గోలకొండ పత్రిక

౧౦౩౯౬

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైద్రాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర వైశాఖ బ॥ ౨ బుధవారము. (౧౮ మే ౧౯౨౭) { సంచిక ౮.

సోడా లిమినేడు యేల త్రాగవలెను.

పి. నరసింహారావు గారు.

సోడా, కోలా, లైంజూస్, ఆరెంజి, జింజర్, మున్నగు పేర్లుగల పానీయ్యములను, (ఎరియేటడ్) అని యందురు అనగా వాయువు మిశ్రమమైన జలము. ప్రాణవాయువు, నైట్రజన్, కార్బానిక్‌డయాక్సయిడ్ మున్నగు వాయువులు కలమానములు వీటికి కూడా (ఎరియేటెడ్ వాటరని) అన వచ్చును. కాని యీ వాయువులను అధికముగా చేర్చి సీసాలలో బిగించిన వానికే యీ పేరు వాడుకయైయున్నది. ఆ సీసాను బిగువు వదలించినచో ఆ వాయువు బుడగలక్రింద పైకి వచ్చును. సాధారణముగా, కార్బానిక్ డయాక్సయిడును, వీటిలో కలిపించి సువాసనకు కొన్ని వస్తువులను చేర్చి యంత్రసహాయ్యమున బిగించెదరు. సోడా అనబడు వీటిలో బొగ్గుపులుసు గాలి (కార్బానిక్ ఆసిడ్ గ్యాస్) తప్ప మరేమియునులేదు. ఒక పైంటు నీటికి ౧౦ గ్రైనులు "సోడియం బైకార్బొనేటును" చేర్చెదరు. ఆదియే సోడా లిమినేడ్‌లో నిమ్మరసమును ఆరెంజిలో నారింజ రసమును, జింజర్‌లో అల్లపు రసమును, కొద్దిగా చెక్కర చేర్చి పిమ్మట వాయువు బలముచేత బిగించెదరు మన దేశమును బట్టి పరిశీలించుచున్నా క్రొత్త పదార్థములగు కాఫీ, టీ, మున్నగు వానివలెనే సోడా, లైంజూస్ మున్నగు పానీయములు చెందదగినవి. ప్రజలు వీనిని వదలించుకొనజాలక యున్నారు. చెన్నపురము వంటి పట్టణములలో తియ్యారు చేయబడు పానీయ్యములందు అపరిశుభ్రత చాల అధికముగ నుండును సాధారణముగా కాలువల నీళ్లు తెచ్చి శుభ్రము చేయకనే యీ పానీయ్యములను చేయుచుందురు పైగా దానికి మూతవేసి కొన్ని దినములవరకు నిలువయుంచుటవలన వానిలో క్రిములుకూడ వుత్పత్తియగును. అట్టిపానీయ్యములను త్రాగుటవలన చాలా వ్యాధులు కలుగును.

జీర్ణకోశ సంబంధములగు కొన్ని వ్యాధులలో, యీ పానీయ్యములు కొంత మేలు చేయునుగాని అప్పుడైనను వైద్యుని సలహాతీసుకొని వానిని త్రాగవలెను. త్రాగినచో ఒకప్పుడు బాధ అధికముగా కూడ కలుగును.

మడికొండ స్త్రీ సమాజము

నేను మడికొండ గ్రామము హిందూ బాలికా పాఠశాలా సహోపాధ్యాయినిగ నుండి పాఠశాలా బాలికలకు శక్తి వంచన లేకుండ విద్యా వివేకములను లేక పరిశ్రమ విషయమై బోధించుచు పాఠశాల లేని సమయములలో గ్రామపు స్త్రీలకు పెద్దలవలన వినిన స్త్రీ విద్యను గురించి బోధించుచు పిల్లలను పాఠశాలకు బంపుటకును పిల్లలకు విద్యాభ్యాసము చేయుటకు విద్యయందభిరుచి కలుగునట్లు పాటుబడుచు వుంటి కాల్పమంటికాని ఈ దేశపు స్త్రీలకు విద్యయొక్క విలువ తెలియనందునను విద్యాగంధ మెఱుంగని వారెక్కువగ నుండుటచేత నేను బోధించెడు విషయములయందభిరుచి కలుగుటలేదు. దైవానుగ్రహమున విదుషీమణియు కవయిత్రియు స్త్రీ విద్యకొఱకు చాల కాలమునుండి పాటుపడుచున్నట్టియు దేశసేవకొఱకు నన్ను ప్రోత్సహించి విద్య బోధించి నాల్గవ తరగతి ఉపాధ్యాయిని పరీక్షయందు కృతార్థురాలను జేసిన శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసాంబగారు స్వయముగ మడికొండ వచ్చి స్త్రీలను చేరుంచి గృహిణీ ధర్మములను గురించియు స్త్రీ విద్య వలన గలుగు లాభనష్టముల గురించియు దేశసేవను గురించియు విపులముగ బోధించిరి. గ్రామస్థులకు స్వయముగ విద్యయందు అభిరుచి లేకున్నను లోకమాత యనదగు శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసాంబగారి వాక్యామృత ధారచేతను ఆమెగారి నిర్మలాంతఃకరణ ప్రభావము చేతను లేడియులం డామెను గల యుక్తి మాన చిహ్నము చేతనో ఏగినంతా డామె కోరికను దీర్చ దలచి యేమో గ్రామస్థుల హృదయముల ప్రవేశించి వినువారు చేసినని తోచుచున్నది. స్వర్ణవేది వలన యినుము బంగారమగుననియు శ్రీ చందన తరువు సమీపమునయున్న వృక్షములన్నియు చందనమగునని పెద్దలు చెప్పుచుండగా కావున శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసాంబగారి వలననే దేశసేవా దురంధరులగు మహాత్ములీ గ్రామమునకు దయచేసి గ్రామస్థులకు విద్యా వివేకాది విషయముల బోధింప ప్రార్థితులు. ఉదార చరితానాంతు వసుధైవ కుటుంబకం అని ఉదార బుద్ధిగల వారికి లోకమంతయు వారి కుటుంబమే గదా మరియు మహాత్ములు దేశసేవ చేయుట తమ ధర్మమని యాచరించుచున్నారు గాన మాసస్త మనిమాకములవలెనున్న ఈ గ్రామపు స్త్రీల నుద్ధరించుట మహాత్ముల విధిగదా.

ఇట్లు కార్యదర్శి

గంగా పర్యుల వెంకటసుబ్బమ్మ.

పత్రికాస్వీకారము

హైందవి:— సచిత్ర మాసపత్రిక, సంపాదకులు శివకుమార నందులాలుగారు. సంవత్సర చందా మూడు రూపాయిలు. క్రౌను సైజు.

విలాసము:— హైందవీ పత్రికా కార్యాలయము, ఖోటీ మహారాజ్‌గంజ్, హైద్రాబాదు.

సుమారు మూడు సంవత్సరముల క్రిందట బ్ర. శ్రీ. నందగోపాల బుచ్చయ్య లింగశాస్త్రి గారు సంచిక ప్రకటించియుండిరి. మరల ఇప్పుడిది త్రై మాసపత్రికగా ప్రకటింపబడినది. ఇంతకు చిత్రములు లేవు. ఈ పత్రిక పేరు "హైందవి" అనియున్నను సర్వ విషయములు ప్రకటింప బడుననియు, యున్నారు. ఈ పత్రిక ప్రతి నిజాం రాష్ట్రమునందు ఆంధ్ర భాషాభివృద్ధికి తోడ్పడుచు, చిరంజీవిని పత్రికగా యుండునని కోరుచున్నాము.

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి కార్యనిర్వాహకసభ్యులు.

నూతన ఎన్నికలు.

[illegible] మే ౨ వ తేదిన సాయంకాలము ౬—౩౦ నుండి ధర్మవీర శ్రీవామన రామచంద్ర నాయకగారి అధిపత్యమున జనరల్ కమిటీ సభ్యుల సమావేశమయ్యెను; సమితి కార్యదర్శిగారి వలన ఈశ్వర ప్రార్థన గావించబడిన నానంతరము, నెల చందా దానములు అనుగ్రహించి సమితి కార్యములు జయప్రదముగా జరుపుటకు సహాయమొనర్చు పోషక వర్గమునకు వారలకు కృతజ్ఞతా పూర్వక వందనములు ముందు కూడ క్రమముగా చందాలిచ్చుచు శ్రోత్రు చందాదారులను చేర్చి తోడ్పడవలయునని మనవి చేయబడెను. సభ్యుల నామముల పట్టికను చదివి వినిపించబడి ప్రతి నెలకగు అదాయ వ్యయముల లెక్కలు చూపించ బడెను

ఎన్నికలు.

1. మ. రా. శ్రీ వామనరావు చంద్ర నాయక జాగిర్దారు గారు, అధ్యక్షులు.
2. ,, జస్టిస్ పండిత కేశవరావు గారు, ఉపాధ్యక్షులు.
3. ,, మాడపాటి హనుమంతరావు పంతులుగారు, ,,
4. ,, మా వె భాగ్యరెడ్డి వర్మగారు. కార్యదర్శి.
5. ,, కంతము రాజలింగము గారు సహాకార్యదర్శి.
6. ,, అరిగె రామస్వామి గారు [illegible] కోశాధిపతి.

సభాసదులు.

7. మ. రా. శ్రీ సి. శ్రీకృష్ణ ఎం.ఏ. బ్యారిస్టరు గారు
8. ,, ఆర్ ఎస్ నాయక ఎం ఏ బ్యారిష్టరు గారు.
9. ,, ఎం. ఎల్ ఆదయ్యగారు.
10. ,, బి. బి. కృష్ణయ్యగారు
11. ,, ఎ. ఎస్, మల్లయ్య గారు.
12. ,, ఎస్. కె. వెంకటాచలం వకీలుగారు
13. ,, వి శేషయ్య కంట్రాక్టరు గారు.
14. ,, పండిత మాణిక్యరావు విఠలరావు జాగీర్దారు గారు.
15. ,, ఎచ్. ఎస్. శివరామయ్యగారు.
16. ,, పండిత బాపురావు గారు
17. ,, సి. లక్ష్మినారాయణ బి. ఏ. గారు.
18. ,, సేట్. గణేషమల్లు సింఘవి బ్యాంకరు గారు
19. ,, ఎస్. నర్సయ్య హెడ్ వాక్సినేటర్ గారు.
20. ,, ఎ రామస్వామి సెక్రటరి ఏకీం బ్రాహ్మణ బ్రాంచి.
21. ,, మన్నెల చెన్నకృష్ణయ్య కంట్రాక్టరు గారు

విద్యావిషయిక సభాసదులు.

1. మ. రా. శ్రీ కె. ఎస్. వైద్య ఎం. ఏ. ఎల్ ఎల్ బి. గారు
2. ,, జి ఎస్. ప్రకాశరావు ఎం. ఏ ఎల్. టి గారు
3. ,, వి. బి. జోషి బి.ఏ.ఎల్ ఎల్. బిగారు
4. ,, జి ఏ చంద వార్కర్ బి. ఏ. ఎం. ఆర్. ఎస్. గారు.
5. ,, ప్రొఫెసర్ హనుమంతరావు గారు.
6. ,, ఎస్. ప్రతాపరెడ్డి (గోలకొండ పత్రిక సంపాదకులు) గారు
7. ,, లక్ష్మణరావు పాటక్ (నిజాం విజయ పత్రిక సంపాదకులు) గారు
8. ,, వి. నరసింహారావు పంతులు గారు
9. ,, జి ఎస్. నాయుడు గారు
10. ,, శ్రీమతి తారాబాయమ్మ గారు
11. ,, వి. వి. ప్రేమ్‌దాస్ ఆర్టిస్ట్ గారు.

పై ఎన్నికలు జరిగినానంతరము అధ్యక్షులవారు చక్కనిహితోపదేశముచేసి సభ్యుల నుత్సాహవంతులనుగా జేసి వానంతరము సమితి కార్యదర్శి అధ్యక్షుల వారికిని మరియు సభాసదులకు కృతజ్ఞతను వెల్లడించుచు, శ్రీయుత ఎస్. మల్లయ్య గారు (500) రూప్యముల ఖరీదగు ఆంధ్ర పుస్తకములు సమితి లైబ్రరీకి దానము చేయుటకు [illegible] వాగ్దానమొసగినందులకు వందనములర్పించి సభ చాలించబడెను.

నిర్బంధ అతిబాల్యవివాహములు: అనుకూలదాంపత్యము

శ్రీమతి వరదగారు వెల్లూరు.

పూర్వకాలమున మన భారతమాత నాగరకతలో ప్రసిద్ధిపొంది యితర దేశములను సాధ్యకృత్యములు గొప్ప సేవవహించినదని పూర్వచారిత్రములు మనకు బోధించుచున్నవి. కొంత కాలమునుండి పూర్వ నాగరకత నశించుచు, పాశ్చాత్యుల దృష్టిలో మనము అనాగరకులమని తలంపబడుచున్నాము. ఇది మనకు అవమానము కాదా? ఇట్టి యవమానమునకు మనమే కారకులమని యొప్పుకొనక తప్పదు.

పూర్వకాలమున ప్రజలు కుటుంబీకులుగా నుండి హాయిగా జీవయాత్రను గడుపుచు ఇహపర సౌఖ్యములనుభవించినారు. ఇప్పుడదిలేదు. దీని రహస్యమేమి? ఇందుకు కారణమేమి? అని మనము తెలిసికొనవలసియున్నది. మనము కొంత విచారించినచో అతిబాల్య వివాహములని చెప్పక తప్పదు.

మనమనుకొనినట్లు వివాహబంధము సాధారణమయి, యెప్పుడు తలంచిన నప్పుడు త్రెంచి పారవైచి వూడిపోవునది కాదు. పాశ్చాత్యులు ఇతర మతస్థులు విడిపోవుచున్నట్లు మనము తలంచినప్పటికీ భార్యాభర్తల సంబంధమును త్రెంచవీలులేదు. ఒకసారి మంగళసూత్రధారణమయినచో భర్త యెట్టి సుగుణుడయినను, దుర్గుణుడయినను, కఠినుడయినను, సరళ స్వభావుడయినను, భార్య సహించి తన కర్మమనుకొని సుఖించుచుండవలసినదే కదా? అదృష్టవశమున దుష్టుడు కాకపోయిన యెడల సౌఖ్యవంతురాలగుననుటకు సందేహము లేదు. కాని యట్టి యదృష్టము నూటికి ఒకరికైనను పట్టదు. కావుననిప్పుడు గొల్లవాడు మందలో నుండి కటికవానికి గొర్రెను పట్టి యిచ్చినట్లు, పూర్వము తల్లిదండ్రులు తమ బాలికలను తమకిష్టమయిన వారికి బాలిక యనుమతి నడుగక అంగీకారమైనను లేకనే యిచ్చువారలు కారు. అప్పుడు తల్లిదండ్రులు తమ బాలికలు యుక్తవయస్కులయిన తరువాత వారల యిష్టమును కనుగొని, వారి భావి సౌఖ్యమును గమనించి,

„స్త్రీయును పురుషుడును రూపున
ప్రాయమున శీలకులంబులన్ బాంధవ విద్యా
శ్రేయములగు నొరులయిన
న్యాయముగా జేయవలయు నధికప్రీతిన్''

అనుసూక్తి ననుసరించి, వరుని నిర్ణయించునట్లు వివాహములు చేయుచుండెడివారలు.

క్షత్రియులలో స్వయంవరాచారము గలదు. సర్వసాధారణముగ దంపతులిరువురును పరిణామము చేసినచో నది కన్యాదానమును జేరగలదు. కాని ఒకదాని కొకటి వ్యతిరేకముగ నున్న జేరగలదా? కావున వారు వివాహము జేసికొనవలయును. అప్పుడే గదా సంసార ము [illegible] భార్యాభర్తలు అనుకూలముతో [illegible]

తల్లిదండ్రులు బలవద్వివాహములొనర్చి, తాము చేసిన పని చాల మంచిదని, తమ సంతానము నెడ విధ్యుక్త ధర్మమును నెరవేర్చినామని బ్రహ్మానందము జెందినవారివలె సంతోషపడుచుందురు. కాని తమ సంతానము యొక్క కష్టసుఖముల నెరుగరు.

భర్త భార్యను హీన దృష్టితో జూచుటయు, ప్రతి దినము బట్టలను గొడ్డుకొట్టినట్లు కొట్టుటయు, సంసారసుఖములేకుండ నిండు, అన్నవస్త్రములనయినను సరిగా నీయక అన్యకాంతా ప్రియుడయి అబల మరియు నసహాయురాలగు తన భార్యను దుఃఖసముద్రములో ముంచుటయు, ఎవరయిన పెద్దలు „ఇది నీకు తగదు, భార్య నేలుకొమ్ము. కరుణ చూపుము. కలకంఠి కంటికన్నీరు కారిన సిరియింటనుండ నొల్లదు'' అని హితము చెప్పినచో, „ఇది నా భార్యకాదు. చిన్నతనములో నా తండ్రి యేమిచేసినాడో, నన్నడిగి చేసినాడా?'' అని చెప్పువారలు బహుళము. కొందరు తల్లిదండ్రులకో పించుదురేమో యని జడిసి మాతాపితలయాజ్ఞోల్లంఘనము మహాపాతకమని తలపోసి యెట్లో వివాహబంధమునకు గురియయి పీటలమీద కూర్చుండి తమ వాతె దేశాంతర వాసులయి భార్యయొక్క ముఖము చూపక దినదినము క్షీణించు స్థితిలో నున్నవారెందరను గనుగొనుచుండుట లేదా? కొందరు తమ యదృష్టమంతే యని భార్యతో కాపురమొనర్చినను, ఉత్సాహ జనితమయిన యనురాగముగాక, బలవంతముతో గూడిన బంధము కావున, వారి సంతానము బుద్ధిజ్ఞాన శరీర దార్ఢ్యములు సహజ ధైర్యములు లేనివారుగా నుండుటయే కాక, వారి మాతాపితరుల, తత్సంబంధీకులయిన బంధువులు మరియు పెద్దలయందును భక్తిప్రేమలు పొత్తిగా లేకుండ నుండును. ఇటువంటి సంతానమే దినదినాభివృద్ధినొందుచు, మన భరతమాత మరియు సంఘము బలహీనతను పొందుచున్నది.

భార్యాభర్తల పరస్పరానురాగ ఉత్సాహములవలన గలుగు సంతాన మన్ని విషయముల సుసంపన్నమనిపించుకొనుటయే గాక, ఉభయులను జీవితకాలమందంతటను స్వర్గభోగముల నిహలోకములో ననుభవించునట్లు చేయును. ఈలోకమునందు భార్యకన్న నెక్కువగు మిత్రము మనుజునకుండదు కదా! ఆమెయే తనతోడి సుఖమనుభవించును. వేరువేరా? వారిరువురును చూచుటకు భిన్నమయిన దేహములు గలవారలుగ నుండినను, నిజముగ నాలోచించిన నొక దేహమనియే చెప్పవచ్చును. ఏలయన, ఒకరు సంతోషమనుభవించునప్పుడు రెండవవారికిని సంతోషమే కదా? ఒకరు విచారముతోనున్న రెండవవారికి విచారముగానే యుండును. ఇట్టి అన్యోన్య సుఖదుఃఖములు కలిగించువారికంటె నితరస్నేహితులు లోకమునందుండురా, ఎందరని చేయగ జెప్పనక్కరలేదు. ప్రాణసమాన మిత్రుడు సహితము భార్యకంటె యెక్కువ యగునా? కావుననే యొకధా భారతమందు

„అఖిలదుఃఖార్తులకౌషధంబు
సురుచిరగుణ భార్యయేచూచెదము
వానరభార్యాసమేతుడై యున్నవాని
కెంతలోపమలయుష్యతుకు పడవు''
అని చెప్పియున్నారు.

అంగీకారము పొందకుండ చేయువివాహములకు గొప్ప కారణములను ప్రజలు చూపుచుందురు. పాటించదగిన కనబడుచున్నదిమలను, బాల్య జనులు

౧. „అష్టవర్షా భవేత్ కన్యా'' యని పెద్దలు చెప్పినారు. కావున మన మెనిమిది సంవత్సరములు దాటకముందే, వివాహము చేయవలయును.

౨. మేము లేక మాతలిదండ్రులు చాలాకాలము జీవించుటసంభవమా? మాయొక్క చిన్నతనములో బొమ్మల పెండ్లిండ్లు జరిపించి, మావిధిని నెరవేర్పవలయును.

౩. సంబంధము కుదురుచున్నప్పుడు ఇయ్యవలసినది. తరువాత దొరకకున్న నేమిచేయగలము!

౪. రజస్వలయయిన మహాపాతకమునకు లోను గావలసివచ్చును.

ఈ యభిప్రాయములు ధనవంతులు లేక నిరుపేదలు వారు చేయుచున్నవి. ఇక రెండవ తెగను విచారింతము.

౧. వరశుల్కము చాలా రాగలదు. ఇదే లాభము. ఇప్పుడు తప్పినయెడల దొరకదు.

౨. కన్యాశుల్కము విషయములో గూడనిదే యభిప్రాయము.

పయియభిప్రాయములు యెంతవరకు మన సంఘమునకు వృద్ధి బలములను తెచ్చునో, శాస్త్రము లెంతవరకొప్పుకొనునో, పరిశీలించుదము

౧. అష్టవర్షాద్భవేత్కన్యా యనుటతో ఎనిమిదేండ్లలో వివాహము చేయవలయునని యెవరో చెప్పిరే తప్ప, ఏ ధర్మశాస్త్రములోను శాసించి యుండలేదు. ఇదే సిద్ధముగా కన్యావరయితే రూపము అని చెప్పినాడు. కన్య యెటువంటి రూపమును ఆశించునో ఆ విధముగా వరుని వరించునో యని తన్నుతాను తెలియజేయునట్లు పాణిగ్రహణ మొనర్చుకొనవచ్చునని శాస్త్రవేత్తలు శాసించియున్నారు. దీనికి సాక్ష్యముగా క్షత్రియ జాతుల స్వయంవరములుండెనిచ్చి, అగ్రజాతులగు బ్రాహ్మణులు పూర్వకాలమందు ఏ విధముగా వర్తించినారో మనము కొంత యనుమానము పోవునట్లు విడిచి, పరిశీలించితిమేని, అహల్య, అనసూయ, అరుంధతి, మొదలగు ఋషిపత్నుల భార్యలే మా వాదమునకు సాక్ష్యము. ఇదియుగాక వివాహమునందు వధూవరులకు నిచ్చెడు సంభాషణమును జూచినను వారిలో నెవ్వరును పసివారుగా కనబడరు. వివాహములో మూడవ దినమున అయిన తొలి నాల్గవ దినమున వధువు „అపశ్యం త్వా మనసా చేకితానం తపసో జాతము తపసోవిభూతం...ఇహ ప్రజామిహరయిం రరాణః ప్రజయా ప్రజాయస్వ ప్రజాకామ.'' అనివరుని గూర్చి వధువు, ప్రజా కాముడనియు, తపస్సుచేత బుట్టి తపస్సుచేత వృద్ధి పొందినవాడనియు, నేను మనస్సు చేత జూచితినని, గనుక నాయందు పుత్రకాముడవయి యున్న నీవిక సంతోషపూర్వకముగా సంతానము పొందుమనియు జెప్పుచున్నది.

దీనిని బట్టిచూడగా, స్త్రీ వయసురాలయిన తరువాతనే వివాహము చేయవలయునని, ధర్మ శాస్త్రము నిరూపించుచున్నదే కాని అష్టవర్షములకే వివాహము చేయవలయునని, విధించుట లేదు. ఇంక నిట్టి పెక్కు యితర ధర్మశాస్త్ర నిబంధనలు ప్రమాణములు చూపవచ్చును. కాని గ్రంథ విస్తరభీతి విరమించుచున్నాను.

౨. తలిదండ్రుల సంతోషమే ముఖ్యమని తలంపవలయును. తమ సంతాన భావి సౌఖ్యముల గమనించక, కాటికి కాళ్లుచాచి కూర్చుండిన ముదుసలుల సంతోషము ప్రధానముగా గొని వర్తించు తలిదండ్రుల అవివేకము నేమని వర్ణింపవలయును. ఇటువంటి వారల తలిదండ్రులనుట కన్న గోవులను జంపు కటిక వారని పిలిచినను మనస్సునకు సంతృప్తి కలుగ జాలదు.

౩. సంబంధము కుదిరివచ్చినదని సంతోషపడుటయే ముఖ్యముగా నెంచు తలిదండ్రుల యవివేకమునకు, మూఢత్వమునకు ఎనయ నలవియున్నది. కొందరి వరకు సంబంధము మంచిదేయని తలంచెదము. ధనవంతులకే యిచ్చినామని సంతోషించెదము. దంపతులు ప్రేమబద్ధులు కాకున్నయెడల స్థిరముండెడు ఐశ్వర్యము భార్యను సుఖముకలుగ జేయునా. నన్నుతో సమానముగా ఐశ్వర్యమును పంచుకొనుటకు బాధ్యులు కాగలదా? అయినను, నిర్దయతో నేనట్టియని పరిగా దమును కరుగ బెట్టుకొని, త్రాగి దాహముణచుకొనునా? గర్భముగాకమునుపే భార్యాజీవితము వంకరగుల్లము కాదా! అటువంటి వరకు ప్రోత్సాహులను జేయుకొనర కులు తల్లిదండ్రులేకాక మరియొవ్వరు? ధనవంతులయినను, బీదలయినను పట్టెడుపొట్టకేకదా కావలసినది? ఎవరయినను గౌరవజీవనము లేకదా ఆశించునది అది యే కుటుంబములోనున్నను చాలదా. ఒకొకప్పుడు బీదకుటుంబము ధనవంతులగుటయు, ధనవంతులు బీదలగుటయు తారసిల్లుచుండుటయు, మనమెన్నిమారు చూచి యుండలేదు. కావున మనము వరుని గుణసంపత్తినే చూడవలసినది, వరుని ఆరోగ్యమును చూడవలసినది ధనము కాదు. ధనమును స్థిరముచుట సాధ్యమగుదా? వరుని విద్యాభ్యాసము ఆరోగ్యము కన్యక ఆమె తలిదండ్రులకు వరుని గుణసంపత్తియే ముఖ్యముగా చూడవలసినది. వరునియొక్క ఆరోగ్యము చూచి, పిల్లను ప్రేమించవలెను. పిల్లవానియొక్క గుణసంపత్తినే చూడవలయును. లేకున్న తనకు గానప్పుడు ఆ తల్లిదండ్రులు తమకేమి తనపుత్రిక అప్పునా?

ఎప్పటికి నెలపిల్లల కష్టములను విచారించు నప్పుడుగాని, లేక తాడంబడి తెల్పునప్పుడేగాని, వారు మళ్ళి ప్రాయములను నిర్లక్ష్య పెట్టి తమయిష్టము వచ్చినటుల ‚‚మాపిల్లలు మాయిష్టప్రకారము నడుచవలెను" నని యు, అటుల నడువనియెడల ఇలవేసవి బాధలను వసే దుర్భాషలు పెట్టుకొని, సంతానమునకు మేలుకోరుటకు మారుగా వారలకు దుఃఖమును కల్గించి తామును సుఖమును పొందకపోవుదురని విన్నవించుకొనుచున్నాను,

౪. రజస్వలయయిన తరువాత చేయు వివాహమునకు మహాపాతకమునకు తెలుసుకొనలేకున్నారో, ఏశాస్త్రములు సమ్మతించునో తెలుపవలెనన్నవి. ఈ వాదము శాస్త్రసమ్మతమేని మనశాస్త్రములు కొత్తవి కావు గదా? పురాతనమని యెప్పుకొని నప్పుడు పూర్వకాలపు ఆచారము మన కనుష్ఠేయముగాక మానదు. మనము పూర్వపు స్త్రీల విషయమయి చారిత్రముల పరిశీలించిన యెందరో కన్యలకు వివాహమయినను గర్భస్వలా పూర్వవివాహము జరిగి యుండలేదు. అటులయినను క్షేమబలాఢ్యులు జననమందక నే పోవుదురు.

క్షేమబలాఢ్యులు దీర్ఘాయుష్మంతులు ఉత్పన్నమయి అఖండ బ్రహ్మచర్యము క్షీణించుటకు కారణము ప్రౌఢవివాహములు, అనుకూలదాంపత్యము పరస్పర పరిచయము వివాహానంతరములో ఏర్పడుటయే కారణము.

ఇదియుగాక, బాల్యవివాహములే యాచరణీయములైన వివాహమంత్రములయి మనమాదృష్టించిరిపి, విచారించిన అట్టి మంత్రములు బాల్యవివాహముల కెట్లు సరిపోవునని తెలియగలదు.

‚‚సోమః ప్రథమో, వివిదే,'' అనుఋగ్వేద మంత్రము బట్టి కన్యయను మొదట సోముడు వరించుననియు, పిమ్మట గంధర్వుడు వరించుననియు, అటు తరువాత అగ్ని వరించుననియు శాస్త్రమర్యాదకలదు. ఆయా దేవతలు కన్యనుపరించు కాలము నెల పుటలో,

శ్లో॥ రోమదర్శనపర్యంతం సోమోభుంక్తే హికన్యకాం
రజోదృష్ట్వాతు గంధర్వా కుచౌదృష్ట్వాతుపావకః''

రోమదర్శన కాలమందు సోముడనుభవించుననియు, రజోదర్శనమయినతరువాత గంధర్వుడనుభవించుననియు, కుచదర్శనమయినతరువాత పావకుడనుభవించుననియు స్మృతులు ఘోషించుచున్నవి. ఇవి యటులుండ, వీరలకుగలుగు సంతానమతిమర్త్యులై వాలఖిల్యాదుల బోలియుండుటయు, బలహీనులయ్యు అనేక రోగపీడితులయ్యు, అకాలమృత్యువు వాతబడి, తలిదండ్రులకు దుఃఖముకలిగించుటయేగాక దేశారిష్టమునకుగూడ గారకులగుచున్నారు.

మనదేశములో వరశుల్క మహామారి చాలవరకు ప్రబలియుండి కుటుంబములను నేలపాలుచేయుచున్నది ప్రతివాడును మంచివరునకు తనపిల్లనియ్యవలెనని సంబంధముల వెదకుచుందురు. వరునివారలు ఇదేసమయమని వేనవేలు వరదక్షిణ కోరుచుందురు. ఇవ్వకున్న పిల్లయవివాహితయయి, యింటనిలువ గలదు. ఇచ్చెదమన్న సర్వాంగము అమ్మనిదె సాగదు. ఈవిధముగా నాడపిల్లలుకలవారలు కష్టపడుచుండగా, వరునివారలు దీనిలో నెంతయునదరమున్నదో, కనుగొనజాలకున్నారు. వరదక్షిణమనగా, కొంతపయికము వరునివద్దకిచ్చి యతనినిగొనుట. అనగా కొనుక్కొనబడినవాడు కావున యతనికి, కలుగు సంతానము ఏమి విలువకొనునో చెప్పుదురే యూహించుకొనప్రార్థితులు.

కన్యాశుల్క విషయమయి యిక చెప్పనక్కరలేదు. తమ కన్యను సాలంకృతముగా, కన్యాదానము చేసి, పుణ్యసంపదగావలయునని, శాస్త్రములు బోధించు సందర్భములు మూలబెట్టి ఇవియన్నియు జెప్పనివిని బెట్టి కన్యల నమ్ముచునగా నరమాంసముల నమ్మ యంతటితో విడువక వరుని యింటజేరి నామాత సొమ్మనపహరించి, ‚‚ఆడు బిడ్డల సొమ్మునపహరించుట కన్న బండకట్టుక నూతబడుట మేలు''. అనువాక్యమునైనను లక్ష్యపెట్టక వర్తించుట యెంత హీనతేవనమో విచారించవలసియున్నది. ఇహపరములయందు మనకిటువంటి వారు మహాపాతకమునందారు.

స్మృతులలో నెల్ల ప్రథమగణ్యమయిన మనుస్మృతిలో

శ్లో॥ ఆదదీతనశూద్రోపి శుల్కందుహితరందదత్ ।
శుల్కంహిగృహ్ణన్కురుతే ఛన్నం దుహితృవిక్రయం॥

శూద్రుడయినను కన్యాశుల్కము పుచ్చుకొనకూడదనియు, శుల్కము పుచ్చుకొనుట పుత్రికా విక్రయమనియు, స్పష్టముగా చెప్పబడినది.

శ్లో॥ క్రయక్రీతాతుయానారీ, నసాపత్న్యభిధీయతే॥
నసా, దైవేనసాపిత్ర్యే దాసీంతాం కాశ్యపో బ్రవీత్॥

అనగా, సొమ్మిచ్చి కొనికొన్న స్త్రీ పత్ని కాదనియు, పితృకర్మలకు స్త్రీ పనికిరాదనియు అదిదాసి వంటిదనియు, కశ్యపుడు చెప్పుచున్నాడు.

లోకములో మాంస విక్రయము చేయువారు నహితము మనుష్యులను అంతుపుట్టి మాంసము నమ్మకుండెదరు కాని, యీ దేశమునందు కన్యాశుల్క ములమూలమున ఘోర పాతకులవలె, నరమాంస విక్రయమున కొడంబడుదురు. వారి కేవలము నరమాంస విక్రయమే కాదు తమ కడుపున బుట్టిన బిడ్డలనే నిర్దయులయ్యి నమ్ముకొనుట మాంస విక్రయము చేయువారు అంతుపును జంతు భాని మాంసమును అమ్ముకొందురు. మరణమువలన నిమిషములో నా జంతువుయొక్క బాధ నివారణమగును. ఈ నర మాంస విక్రయమునకు ఒడిగట్టుకొను క్రూరులు తమ బిడ్డల వారింపను బ్రతికి యుండగానే, అమ్మి కొందురు. అందువలన నాకన్నియలు యావజ్జీవమును మితిలేని బాధ ననుభవించవలసిన వారగుచున్నారు.

పాఠక మహాశయులారా! నేను పయిన వ్రాసిన విషయములు సర్వసాధారణములయినను, ఇప్పుడిప్పుడు కొందరు సంఘసంస్కర్తలు దురాచారములను తొలగించి, ఇంకను తొలగించుటకు ప్రయత్నించుచున్నారు. మన మందరము వారి సదుద్దేశమునకు తోడ్పడుటకు మారుగా, మూఢవిశ్వాసము మరియు స్వలాభా పేక్షగల వారమయి ప్రతిఘటించు నెడల మనకు దేశారిష్టమును తోడుపడిన ద్రోహులము కాకమానము.

కావున నో తరక మహాశయులారా! దేశాభ్యుదయమును, గోరి మనసంతాన భావిసౌఖ్యమును, అనుకూల దాంపత్యమును, మనమ్మనందలంచి, అనంగీకార యతిబాల్య వివాహములు ఎప్పుడును జరుపక పోవలెనని వినయముతో వేడుచున్నాను. కన్యావర శుల్కములు, అసాధ్యములయు వంగీకార వివాహములు చేయ నిశ్చయించిన తలిదండ్రులకు బదులు చెప్పనేరక ప్రాణహత్యల గావించుకొనిన స్నేహలతాదుల చారిత్రముల మనము వినుచున్నాము. మనము వారివలన గుణపాఠమును నేర్చుకొనక, మనతప్పుల దిద్దుకొనకపోవుట చాల విషాదకరము గాదా?

అనుకూల దాంపత్యముల వలన సుసంతానము కలిగి తల్లిదండ్రులకేకాక, భూమాతకు భక్తులయి సేవ ప్రతిష్ఠలగాంచి, వర్ధిల్లుట కవకాశమేర్పడును. ఇట్టివిధముగా, అందరును వర్తించుచున్నయెడల భావిసంతతి అతిసుగుణ సంపన్నలతో, వెలుగుచు, నిస్సందేహముగా నిజమగు భారతమాతసంతతి వారనిపించుకొనుచు, భారతమాత తనసంతానమునుజూచి గర్వించునటుల చేయగలరు.

ఒకసారి పరీక్షించి చూడుడు

వార్తలు

సరోజినీదేవి బోధ.

లాహోరులో జరిగిన విషాదమువలన హిందూదేశ హృదయమునకు గాయమైనది. హిందూదేశమున ప్రజలు మాది ఉత్తర రాష్ట్రమనియు, మాది దక్షిణ రాష్ట్రమనియు, మాది పశ్చిమము, మాది తూర్పనియు ఎవరికి వారు ప్రత్యేకముగా భావించుకొను కాలము గతించినది. ఇప్పుడు హిందూదేశము అవిభక్తముగా నున్నది. ఉత్తర హిందూదేశమున జరిగిన విషాదము దేశమంతటికిని. కలిగినట్టి మహాఘోరమైన విషయములు జరిగినట్టి ప్రదేశమునుండే వచ్చుచున్నాను గావున భారతీయులను విప్లవమునకును వినాశమునకును పురికొల్పునది సాంఘిక ద్వేషపిశాచమని చెప్పదలంచి యున్నాను. ఈవర్ణద్వేష మతద్వేషములనే పెద్దలైనవారు ముందు ముందుతరివారికి ఆస్తిగా విడిచి పోవుచున్నారు. ప్రభుత్వము వారితోను నాయకులతోను జోక్యము కలిగించుకొనకుండ యూరకుండుమని యువజనులకు నేను విన్నవించుకొనుచున్నాను. దేశమును నాశనము గాకుండ రక్షింప వలసినది వారే. మనము ప్రభుత్వము వారితో పోరాడగల మాటయట్టుండనిమ్ము, ఇంటనున్న మనలో నున్న విభేదము సమాప్తము సేయవలయును. ఇప్పుడు విదేశ ప్రభుత్వమువారు మనకు న్యాయము చేయుచున్నారా అన్యాయము చేయుచున్నారా యనునది ప్రశ్న గాదు. కాని విదేశ ప్రభుత్వమువారు న్యాయము గాని అన్యాయము గాని చేయుటకు మనలో మనకుగల విభేదములే కారణములగుచున్నవి. మనము మన ముందునుండు తరివారికి స్వాతంత్ర్యము ఐకమత్యము అను ఆస్తులనిచ్చి పోవలెను గాని అవమానకరమగు సాంఘిక స్థితి వైషమ్యములను గాదు. నాయకుల మాటలను వినలేని దేశమునే వారెక్కువగా ఎంచుకొనలేని అట్టి వారు హిందువులైనను మహమ్మదీయులైనను పార్శీ వారైనను నాయకస్థానము నుండి తొలగింప బడవలెను. ముందు నిగ్రహములను చక్కజేసుకొనుడు. దేశారాధనకు మార్గదర్శులుగండు. బానిస శృంఖలములనుండి హిందూదేశమును విడిపింపుడు. అప్పుడు హిందూదేశము విప్లవమార్గమునకు త్రిప్పబడదు. ప్రజ లందరు ఐకమత్యముతో నున్నట్టిదేశమందు తమకిక స్థితియుండదని విదేశప్రభుత్వమువారు ఎఱుంగగలరు.

లాహోరు శాంతించుట.

ఇప్పుడు లాహోరు నగరము శాంతించినది. అసత్యవార్తలు ప్రకటింప బడకుండునట్లు ప్రభుత్వము వారు అన్ని విధముల ప్రయత్నించుచున్నారు. సాధారణముగ పనులన్నియు సాగుచున్నవి. ప్రభుత్వము నగరమందును, ప్రాంతములయందును అల్లరులు శాంతించెననియు, రక్షక విధానమంతయు నున్నదనియు, బాధితకుటుంబములకు సహాయము చేయుటకు చందాల వసూలు ప్రారంభింప బడెననియు ప్రకటించినది. గడచిన హిందూ కలహమునకు సిక్కునాయకులు కలసి సంఘద్వేషమే మూలకారణమని యు, పత్రికల వ్యాసములు, నాయకుల ఉద్రేకపూరిత వ్యాసములు యెంతయు తోడ్పడినవనియు సెటిల్మెంటు ప్రకటించిరి. సిక్కులు హిందూ ముస్లిం సంఘర్షణకు దూరముగా నున్నారు.

శ్రీనివాస శాస్త్రిగారు.

గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రిగారు తమనూతన పదవి నలంకరించుటకు జూన్ ౨౫ తేదిన ఆఫ్రికాకు బోయెదరని తెలియుచున్నది.

అఖిలభారత కాంగ్రెసు సంఘము.

బొంబాయి నగరమున జరిగిన యీ కార్యనిర్వాహక సభకు దాదాపు ముఖ్య నాయకులందఱును, వచ్చిరి. జిన్నాగారు తాము రాజాలమని తెలిపిరి. సంప్రతి ఢిల్లీలో మహమ్మదీయులు సమావేశమై తీర్మానించిన సూచనలు అంగీకరింపవలయునని కోరిరి. సభ శ్రీమతి సరోజినీదేవి అధ్యక్షతను జరిగెను. మహమ్మదీయ నాయకుల సూచనలు సంయుక్త నియోజక వర్గమునకు కూర్చినవి ఆమోదింపబడెను. అల్ప సంఖ్యాకులవారికి కొన్ని స్థానముల ప్రత్యేకించుటకు తీర్మానింపబడెను. నాయకులు ఇష్టగోష్ఠి సభలు జరిపిరి.

శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారి యుపన్యాసము.

ఎన్నియో సంవత్సరములనుండి దేశమును కలవరపెట్టుచున్న హిందూ మహమ్మదీయ విభేదములు అంతమొందగలవని తలచుట నేడు కొంత ఆశ ఏర్పడినది. జాతీయతా భావము దేశమునందు వ్యాపించుటకు మహమ్మదీయులు పట్టుదల వహించియుండుట సంతోషకరమగు విషయము. ఢిల్లీయందు మహమ్మదీయ నాయకులు గావించిన సూచనలు వారి సదుద్దేశమును ప్రకటించుచున్నవి. హిందువులతో కలసి దేశవిముక్తికై పాటుపడువారు సంసిద్ధులై యున్నారని ఈ సూచనలు చెప్పకయే చెప్పుచున్నవి. ఈ సూచనలను కొందరు ఆక్షేపించవచ్చును. కాని రెండు సంఘములకు రాజీ కుదుర్చుటకు ఈ సూచనలు చక్కని అవకాశ మొసగుచున్నదని రూఢిగ చెప్పవచ్చును. సరిహద్దు రాష్ట్రములకు సంస్కరణముల నిచ్చు విషయమై ఎవ్వరికి అభ్యంతరముండకూడదు. లాలా లజపతిరాయిగారి ఆక్షేపణలంత పాటింప తగినవి కావు. భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతమును కాంగ్రెసు మహాసభవారు ఆమోదించియుండుటచే సింధు రాష్ట్రము బొంబయినుండి ప్రత్యేకింపబడిన హిందువులకు ఇబ్బంది కలుగునని చెప్పుట ఎంతమాత్రము సరికాదు. దేశమున జాతీయభావమును వృద్ధిచేయు సంయుక్త నియోజక వర్గముల నేర్పరచునప్పుడు ప్రత్యేక సాంఘిక లాభనష్టములను గురించి ఆలోచించుచుండుట ధర్మము కాదు. భాషాప్రయుక్త రాష్ట్ర విభజనమును కాంగ్రెసువారు కోరవలెను.

మతవిషయములందు సంపూర్ణ స్వాతంత్ర్యముండుట ప్రధాన విషయము. శాసన సభయందున్న సంఘ సభ్యులైనను వారిలో మూడువంతులు మంది మత విషయములను సంబంధించిన ఒక తీర్మానమును గాని బిల్లును గాని ఆక్షేపించిన ఆ తీర్మానమును గాని బిల్లును గాని ఇతర సభ్యులందరు కలసి వదలివేయవలయును. ఇది అన్ని సంఘములవారికి లాభకరమగు సాంప్రదాయము.

రాజకీయ విషయములందు ఐకమత్యము ఏర్పడిన సాంఘిక విషయములందు సులభముగ ఐకమత్యము ఏర్పడునని నా నమ్మకము. అందువలన భారత దేశపు ప్రభుత్వ నిర్మాణ మేవిధముగ నుండవలయునో మనము నిర్ణయించుకొనవలయును. యావద్భారత కాంగ్రెసు సంఘ సభ్యులు, కేంద్ర రాష్ట్రీయ శాసన సభలయందలి ఎన్నుకొనబడిన సభ్యులు సమావేశమై భారతదేశ ప్రభుత్వ నిర్మాణమును గురించి ఆలోచించి తగు విధాన మొకదానిని నిర్ణయించు కొనవలెను. అప్పుడు ప్రభుత్వమువారు మన నిర్మాణమును ఆమోదింపక తప్పదు.

కాంగ్రెసు సంఘమువారు రాజ్య నిర్మాణమునకు పూనుకొనవలెను. కాంగ్రెసు నిర్మాణముల విషయమై కొన్ని విభేదము లేర్పడుచున్నవి. చిన్నవగు కాంగ్రెసు ప్రతిష్ఠాపనలు అప్పుడప్పుడు ఏర్పడినవి. కావున ఈ తగాదాలను పరిష్కరించుటకు సంపూర్ణాధికారము కార్యసంఘమున కుండవలయునని కోరుచున్నాను.

అంతట మహాత్మునకు ఆరోగ్యము కుదురవలయునని తీర్మానింపబడెను. హిందూ మహమ్మదీయుల ఐకమత్యము గూర్చి పండిత మోతీలాలు నెహ్రూ, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టరు అన్సారీ, సత్యమూర్తి గార్లు తీర్మాన మామోదించుచు మాట్లాడిరి. ఇంతటితో నాటి కార్యక్రమము ముగిసినది.

యువరాజు ఇంగ్లండు ప్రయాణము.

నైజాం ప్రభువుగారి యువరాజుగారు ఇంగ్లండునకు విద్యాభ్యాసమునకై పంపుటకు నిశ్చయింప బడెను. వీరివెంట నిజాంగారి రెండవ పుత్రులును, ఇతరులును, పోవుదురని డైలీ పత్రిక వ్రాయుచున్నది

ఈ స్థానిక విద్యాలయాధ్యక్షులు, ఇతర ప్రభుత్వోద్యోగులును, యువరాజుగారి కేర్పాటు జేయుటకు ఇంగ్లండునకు పోవుదురు.

అదే మాదిరి నవాబు సాలారు జంగు బహదూరు యూరోపు యాత్రకు పోవుదురు.

రెసిడెంటుగారు

గౌరవనీయులగు సర్ విలియం బార్టనుగారు ఆరు నెలల సెలవుపై ఇంగ్లండునకు పోయెదరు. వీరు ఈ నెల ౨౦ తేది బొంబాయికి పయనమయ్యెదరు. మిస్టర్ యుల్. యం. క్రంపుగారు వీరిస్థానమున పని చేయుదురు. వీరు నేడు యిచటికి వచ్చెదరు

ఇంపీరియలు బ్యాంకు ఏజెంటు

మిస్టరు డి. హౌస్. నేండరు ఏజెంటుగా నియమింప బడిరి.

చందా దారులకు సూచన

ముఖ్యము! గమనింపుడు.

ఈ వారములో చందాలయిపోయిన వారికి వీ. పీ. లు పంపుచున్నారు. వీ. పీ. లు కార్డులపై వ్రాసిపంపుదుము. ఆ కార్డులందిన వెంటనే చందాదారులు చందామొత్తము చెల్లింపగలరని ప్రార్థించుచున్నాము. పత్రికకు బదులుగా కార్డుపంపుదుముగాన అన్యథాభావింపక వీ.పీ. లు చెల్లించగలరు.

గో. వ్య.)

గోలకొండ పత్రిక

ప్రభవ నామ సంవత్సర వైశాఖ బ॥ ౨

బుధవారము

కళావంతుల సభలు

ఈ నెల ౨౧ వ తేది మొదలుకొని ౨౪ వ తేదివఱకు హైద్రాబాదు సికింద్రాబాదు నగరములయందు కళావంతులసభలు జరుగునను వార్త స్థలాంతరమున ప్రకటించి యున్నాము. ఈ సభలకు గుంటూరు వాస్తవ్యులును, కళావంతుల సంఘమును సంస్కరించుటకు నిరంతరము పాటుబడుచున్న వారగు గుడిసేవ* సుబ్బయ్య గారును, పద్మాపురం నివాసులగు భాస్కరుల ఈశ్వరు డుగారును, అహ్వానింపబడియున్నారు. ఈ సభలు సమావేశపరచు వారల ప్రయత్న మెంతయు శ్లాఘనీయము. ముఖ్యముగా శ్యామరావుగారు సుమారైదు సంవత్సరములనుండి అహోరాత్రములు తీవ్ర కృషి సలిపియున్నారు. వారి మూలమున నేను రెంగలో కళావంతులు తమ మూఢ ఆచారములు వదలి గౌరవముగ జీవితము గడపుచున్నారు. ఎందరో బాలికల వివాహములు జరిగినవి. వయసు ముదిరిన వారు భగవత్కాలక్షేపము వలననో, ఒకరినే ఆశ్రయించియో కాలము గడపుచున్నారు. దీపావళీపండుగ సందర్భమున మంగళహారతులు పట్టుకొని తిరుగుట కొంత వఱకు తగ్గినది.

ఈ లోపలనే కొంచఱి బాలికల వివాహములు జరుగనున్నవి. ఇట్టి సంస్కరణము లు ప్రవేశ పెట్టుటకు మొదట ఎన్నియో అంతరాయములు సంభవించెను. అయినను శ్యామరావుగారు పట్టింపక* ప్రచారము చేయదొడగిరి. ఇప్పుడిచట ఈ సభలు జరుగుట శ్యామరావుగారి కృషియొక్క ఫలితమని చెప్పక తప్పదు.*

సుమారొక సంవత్సరమునుండి వీరికి మూసన పేరాసబుద్ధి వారు తోడ్పడుచున్నారు. వీరిలో కొందరు ప్లీనరీలో పాల్గొనెదరు. ప్రముఖులు. వీరు హిందూసంఘమును శీర్ణము చేయుచున్న దురాచారములు నాశనము చేయుటకు ప్రయత్నము సలుపుచున్నారు.

కళావంతులు తోడి సోదరులవలె గౌరవముగ జీవించవలయునన్న వారు హేయమగు నాచారములు వదలివేయవలయును. క్షణకాల సుఖముగోరి శాశ్వత సుఖము విడనాడుకొని ఇహమునందును, పరమునందును, దూషింపబడుట భావ్యముకాదు. వీరిని ఆశ్రయించుట చేతనే ఎన్నియో సంసారములు కూలిపోవుచున్నవి. ఎందఱో నీతి దూరులగుచున్నారు. కులము, శీలము, విత్తము పోగొట్టుకొనుచున్నారు. హిందూసంఘమును క్షీణింపజేయుచున్న వానిలో ముఖ్యముగ నీకళావంతుల సంఘమొకటి. కనుక నిసంఘము సంస్కరింపబడుట ముఖ్యాతి ముఖ్యము.

కళావంతులయందలి ఆచారములకు స్వయముగ వారే కారకులు గాక ఇతరుల ప్రోత్సాహము కూడ కారణమగుచున్నది. వీరి ప్రోత్సాహముండుట చేతనే కళావంతుల సంఖ్య ప్రబలినది. పాపము హెచ్చినకొలది వీరు హెచ్చిరి. పూర్వ కాలమున తమ గాన, నటన, కౌశల్యముచే రంజింప జేయువారు. అది పెరిగి దూష్యాచారమునకు తావయ్యెను. కనుక కళావంతులు ఇట్టి ఆచారముల విడనాడుట భావ్యము.

వీరు సంగీతకళ విడనాడకూడదు. ఇంతవరకు కులవిద్యల గానము ధనార్జనము కొఱకని తలచకూడదు. పురుషులు తమ కళా కౌశల్యముచే ధనార్జనము చేయవచ్చును.

రేపు జరుగు సభల వలన ఈ రాష్ట్రమందు నూతనోత్సాహము ప్రబలగలదు. ఇంతవఱకు సంస్కార ప్రియుల నిరసించుచున్నవారలు తమ భావములు మరల్చుకొనగలరు. ఇట్టి తరుణమును బోగొట్టుకొనక ప్రతి కళావంతురాలు స్త్రీ యయినను, పురుషుడయినను, ఈ సభలయందు పాల్గొని తమ ధర్మము దెలిసికొందురు గాక! గుడిసేవ సుబ్బయ్యగారు భాస్కరుల ఈశ్వరుడుగారు బోలు నాయకులు మన రాష్ట్రమునకు విచ్చేయుట యరుదుగాన జిల్లాలవారును వచ్చి స్వసంఘాభివృద్ధికై ప్రయత్నింతురుగాక! సభ జయప్రదముగ జరుగు గాక!

వ్యాఖ్యలు

ప్రాణభయము

అబ్దుల్ కరీం అనువారు డాక్టరుమూంజీ గారికి సంవత్సరములోగా చంపెదనని ఒక లేఖ వ్రాసినారట. వీరిని భయపెట్టుటకై నిట్లు వ్రాసిరి. హిందూసంఘమునకు వీరొక నాయకులు. శుద్ధి, సంఘటన యుద్యమముల గూర్చి ప్రచారముచేయుచున్నారు. ఉద్రేకులగు కొందఱు మహమ్మదీయులకిది నచ్చుటలేదు. లోకపండిత మదనమోహన మాలవ్యాగారి గృహమునకు నిరువురు ముసల్మానులు వచ్చి తమ్ము లోనికి బోనివ్వవలసినదని నౌకరుల బలవంతపెట్టిరి. కాని అతడును మతి నొసంగనందున నిరుత్సాహులై తిరిగి పోయిరి. దీనివలన కొన్ని దినములక్రింద ప్రొఫెసరు ఇంద్రాగారు సూచించినట్లు ఇట్టి క్రూర కృత్యములును జేయుటకొక సంఘమున్నట్లు తలంచుటలో పొరపాటేమియు లేదు. కనుక మహమ్మదీయనాయకులు శ్రద్ధగైకొని ఇట్టిఅమానుష కార్యములకు తావులు గుండజేయుట ఉత్తమము. లేనిచో వారికిని, ఇస్లాం మతమునకును, కళంక మాపాదింపబడును. దేశమునందు దినదినము హత్యలుజరుగుచునేయుండగలవు. అయినను, ఒకవిషయము జ్ఞప్తియుంచుకొనుట మేలు. ఒకనాయకుని హత్యగావించినంతనే ఆయుద్యమము రూపుమాసిపోవునా? అదియెన్నటికని జరుగదు. దీనివలన ద్విగుణీకృతోత్సాహముతో వ్యాపించును. అందుచే ఇట్టి అమానుషచర్యల వలన లాభమేమి?

పతాకము

నతీ బ్రిటీషు ప్రభుత్వమువారు సామ్రాజ్యమునందు వారికొసగబడిన స్వాతంత్ర్యమునకు తృప్తి పొందలేదు. వారుతమస్వాతంత్ర్యమును జాతీయపతాకముద్వారా ప్రపంచమునకు జాటుచలచియున్నారు. యూనియన్ జాక్ పతాకమువలదనుచున్నారట. డచ్చివారు ఈ విషయముపై పట్టుబట్టియున్నారు. ఇంగ్లీషువారిలో మాత్ర దేశప్రేమ కొద్దిగనిలచియుండుటచే విరుద్ధాభిప్రాయము వెలిబుచ్చియున్నారు. ఈ సమస్య నివారణకొఱకొక కమిటీ ఏర్పాటు చేయబడినది. యూనియన్ జాక్ పతాకము నందు కొంతమార్పు చేయుటకు కొందరుతలం

చియున్నారు. ఈవిషయమై తీవ్ర ప్రచారము జరుగుచున్నది. ఇపుడు కొద్దిమార్పులతో తృప్తినొందుదురు; కాని భావికాలమున సంపూర్ణ స్వాతంత్ర్యము బడయుట నిశ్చయము.

బర్మా ఆయిలు కంపెనీ కార్మికులు

వారము రోజుల క్రిందట మద్రాసు బర్మా ఆయిలు కంపెనీవారు జీవితావసరములు పూర్తి యగుటలేదని సమ్మెకట్టిరి. సమ్మెదారులు రాళ్లు రువ్వుటచే ఒక ఆంగ్లోయిండియను కంపెనీ యుద్యోగికి గాయమయ్యెనట. అంత వారాగ్రహులై సమ్మెదారులపై తుపాకులు కాల్చిరి. ఇంతవరకు పోలీసువారును, సైనికులు ఇట్టి దౌర్జన్యమునకు గడంగిరి; కాని యూరోపియనులు, ఆంగ్లోయిండియనులును కాల్చలేదు. భారతీయుల ప్రాణములు వీరికింత చులకన కాబోలు.

కంపెనీ అధికారులు దౌర్జన్యము గడంగిరని సమ్మెదారులు స్థిరచిత్తులై యున్నారు. కోర్టులో విచారణ జరిగినది. తుపాకులు కాల్చుటకు ఆత్మసంరక్షణయే కారణమని ప్రధానోద్యోగి బదులుచెప్పెను. రాళ్లవలన గాయము తగలగనే ప్రాణాపాయస్థితి సంభవించెనా? ఇదియేమి వింత!

గోదావరి లాంచీ ప్రమాదము

రాజమహేంద్రవరము నుండి పోలవరమునకు పోవుదారిలో పడవ మునిగిపోయెనని తెలుపుటకు చింతిల్లుచున్నాము. ఎబదిమంది వరకు చనిపోయినారని తెలియుచున్నది. ఇరువదియైదు శవములు నీటిపైకి తేలినవి. మిగత శవముల కొరకు పోలీసువారు ప్రయత్నించుచున్నారట. ఇంతకుపూర్వమొకసారి యిట్టిది జరిగినది. కాని దీనికి కారణము ప్రభుత్వము వారు విచారించలేదు. లాంచికి బోటు కట్టుటవలన ప్రమాదమునకు కారణమని కొందరభిప్రాయబడుచున్నారు. ముందిట్టి ప్రమాదములు గలుగకుండ ప్రభుత్వము వారు విచారణ సలుపవలయును. పరమేశ్వరుడు [illegible] యినవారికి శాంతి ప్రసాదించుగాక!

సుభాషచంద్రబోసు

వంగనాయకులలో [illegible] శ్రీ సుభాషచంద్రబోసు [illegible] కంపబడినవారు ఈనెల [illegible] వ తేది కలకత్తానగరమున విడుదల జేయబడిరని తెలుపుటకెంతయు సంతసించుచున్నాము. వీరు ఇంతకు పూర్వమొకటరెండుసార్లు [illegible] లేనందున [illegible] తమ జీవితము [illegible] వారసిరి. [illegible]

నందలి పరిస్థితులవలన ఆరోగ్యము చెడినను, మృత్యువు వాతబడనున్నను, తమ సాహసోత్సాహము వీడలేదు. నేడు వారి ఆరోగ్యస్థితి ప్రజలను భయకంపితుల చేయుచున్నది. త్వరలో వారారోగ్యవంతులగుదురు గాకని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

రాష్ట్రీయ వార్తలు.

మహాదేవపురము.

(ప్రత్యేక విలేఖరి)

పోలీసు చౌకీ

కొలువుకు దొంగల భీతి కూడ సంభవించుచున్నది. అడవిసమీపమున గ్రామమునకు సుమారు మైలు దూరమున అమీనాబాదు చేరి కలదు. గ్రామము పెద్దదగుటచేతను, జనసమ్మర్ధము హెచ్చుగా నుండుటచేతను, గ్రామములో కూడ ఒక నాకా యుంచు ఏర్పాటు గావించిన బాగుండునని విన్నవించుకొనుచున్నాము. తత్సంబంధాధికారులు శ్రద్ధవహింతురుగాక.

ప్రాథమిక పాఠశాల పరీక్ష.

నాల్గవతరగతి (స్పెషల్) బోర్డు పరీక్ష ఎత్తివేయబడి సుమారు ౫ సంవత్సరములయ్యెను. విద్యార్థులకు ఉత్సాహము క్రమముగా తగ్గుచుండెను. దాని గౌరవము నిలలేదయ్యెను. అట్టిచో ఈమండల విద్యాధికారులగు నాజరు సా॥ లు తమహాల్కాలో పూర్తి ఒకేవిధమగు పరీక్ష ప్రశ్నపత్రాలను పంపి కరెక్టుగా పరీక్ష చేసుకొని అధికారిగారి పంతకముచే సర్టిఫికెటు ఇచ్చి, అట్టివారినే మాధ్యమిక పాఠశాలలో చేర్చుకొను ఏర్పాటు గావించినారు. ఇది పూర్వపు గౌరవము నిలుపుటయే కాక ఉత్సాహమును పురికొల్పుచున్నదని తెల్పుటకు సంతసించుచున్నాము. ఇట్లీలోపమును దీసిన మామండలాధికారులెంతయో వంద్యులు. వారికి మా కృతజ్ఞతను తెల్పుచు, మాధ్యమిక పరీక్ష యందు కృతార్థులైనవారికి ఉద్యోగమీయకున్నను పరీక్ష నష్టేనిలిపి విద్యార్థులకు దాని యందుగల గౌరవము కాపాడుదురుగాక యని విద్యాశాఖ నాజరు సా॥ గారికడ విన్నవించుకొనుచున్నాము. అధికారులు కరుణాదృష్టులు ఆ స్కూలుపై ప్రసరింపజేతురుగాక.

గస్తీ

మామా విద్యాశాఖాధికారిగారగు మౌల్వీ [illegible] గారొక గస్తీ నిమధ్య తమ [illegible] గణాలలో జారీచేసిరి. అది ఈక్రింద పొందుపరచుచున్నాము. [illegible] ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, [illegible] కొలహించుకొని [illegible] మునుండి మార్పుటకై విన్నవించుకొనుటయు, [illegible] యుంటయు, [illegible] చున్నారు. ఇకముందట్టి నేరములు అచ్చటచేయుచుండిన శిక్ష [illegible] [illegible] విన్నవించుకొనుటమే [illegible] ఇకముందు [illegible] గాక!! [illegible]

పాధ్యాయుల కనుకూలమైనదే. ఏలన తప్పు చేసినవారిని ఏదూర ప్రదేశమునకో మార్చి, [illegible] శరీరారోగ్యమును, చెడగొట్టిన వానికన్న ఇయ్యది అత్యుత్తమమైన పద్ధతియే.

వైద్యశాల

ఇచ్చట యునాని వైద్యశాలలోకి పోయిన రోగి, "ఇచ్చినమందు వాడినట్లు తీరవదనుకొని" అంగణములో నడుగుపెట్టుటయే తడవుగ [illegible] వైద్యులు [illegible] ఎప్పుడును రోగపీడితులగుచుండు [illegible] వారలు ముక్తకంఠముతో తెల్పెదరు.

పురపారిశుద్ధ్యము

[illegible] గ్రామాధికారులు ప్రశంసానీయమైనదే. [illegible] పోవువారిపై [illegible] చేయుటయేకాక [illegible] పాఠశాలకు పోవువారలకు [illegible] మధ్య [illegible] బ్రాహ్మణుల [illegible] గ్రామములోనికి వచ్చుదారి [illegible] దగ్గర నడుచుటలో సందేహము లేదు. [illegible] గ్రామములోని [illegible] బాగుచేయుదురుగాక యని మా, ప్రజల [illegible] వర్తకుల [illegible] నమ్ముచున్నాము.

దైవనిధి.

మా మునుసబు [illegible] గ్రామములో కలదు. గుణవంతుడును, [illegible] పనిలో నిపుణుడు [illegible] (౧౨) సంవత్సరముల క్రిందట [illegible] గురువుల [illegible] వచ్చి [illegible] ప్రోద్బలము [illegible] పెట్టుకొనెను. దానిపై గురువుల వారేది యోప్రయోగము చేసి పిచ్చి లేపిరి. అప్పుడు యింటివారలెల్ల [illegible] పంచవింశతి రూకల [illegible] మరల (౧౨) వర్షముల [illegible] అద్దెపకారము ఇపుడు పిచ్చి [illegible] కొట్టుట తిట్టుట నారంభించినాడు. [illegible] ఏనుగులకట్టు గొలుసుతో [illegible] కట్టివేసినారు. [illegible] భనులు చేయుచుండును. దైవనిధి [illegible] ప్రపంచములో [illegible] గురువులుకూడ కలరని తెల్పుచున్నాము. [illegible] పుట్టెను [illegible]

పరిశ్రమలు

[illegible] పురుగులకొరకే ఇప్పుడు [illegible] వలన [illegible] మాను [illegible] మారంభమునుండి పరిశ్రమలు జరుగుచుండెను.

సిటీపనులు

[illegible] సంగతి [illegible] పోవుచున్నారు.

స్థానిక వృత్తాంతములు

ప్రభువుగారి ఫర్మాను.

క్రింద జరుగు విధముగ ప్రభుత్వ సభ (బాబె హుకూమత్) కు అధ్యక్షుని, మంత్రులను నియమించి యున్నాము. గతించిన ఫస్లీ [illegible] నెల ౨౨ వ తేదీ సంవత్సరాదిని మొదలుకొని ఎవరెవరి స్వాధీనములో ఏయే శాఖ యుండునో వారికి [illegible] ప్రాయచించినవి ఆధ్యక్ష్యమునందున్న అధికారములు వారికి యుండును.

(౧) మహారాజా కృష్ణప్రసాదు బహాదురు యెమిను స్సల్తనత్ జి. సి. ఐ. ఇ. అధ్యక్షులు: (సదరు ఆజం)

(౨) సర్ అమీన్ జంగుబహాదురు కె. సి. ఐ. ఇ. సి. యస్. ఐ. మంత్రి.

శాసనశాఖ:—శాసన సభ, జుడిషల్ కమిటీ, న్యాయసభ్య అభిప్రాయము.

న్యాయశాఖ:—మతశాఖ, తోపఖానా అంజ[illegible]

(౩) హైదరు నవాజు జంగు బహాదురు మంత్రి.

ఆర్థికశాఖ:—లెక్కలు, కోశాగారములు, టంకసాల, స్టాంపులు, స్టేషనరీ, రైల్వే, విద్యుచ్ఛక్తి, పరపతి సంఘములు.

(౪) లెఫ్టినెంట్ కర్నలు [illegible] ట్రెంచ్, సి. ఐ. ఇ. ఓ. బి. ఇ. మంత్రి.

మాలుశాఖ:—భూమాపనాయము, అకియాత్, కోర్టుఆఫ్ వార్డ్స్, బందోబస్తు, వ్యవసాయము, అధినివేశములు, ఆబ్కారీ, సుంకముశాఖ, అడవి, స్టేట్స్టిక్స్, లోకల్ఫండు, పరిశ్రమలు, వాణిజ్యము.

రక్షక శాఖ:—నగరరక్షక శాఖ, జిల్లాల రక్షక శాఖ, (పూర్వమువలెనె ఈ రెండు శాఖల యేర్పాటు వేరువేరుగ నుండును) జైలులు.

(౫) నిజామత్ జంగు బహాదురు సి. ఐ. ఇ. ఓ. బి. ఇ. మంత్రి.

రాజకీయ శాఖ:—ప్రెస్ కమిష్నరీ, అతిథి సత్కారము. పురపాలక సంఘము, నగర నిర్మాణ సంఘము, మోటరు ధర్మఖాన అంజ[illegible], పురోద్యానవనము.

(౬) ఎలీ అక్బోలా బహాదురు మంత్రి.

విద్యాశాఖ:—పాఠశాలలు, ఉస్మానియా విశ్వవిద్యాలయము, నక్షత్రశాల, వైద్యశాఖ, ఆరోగ్యము, ఇంగ్లీషు యూనాని అసుపత్రులు, వివిధ శాస్త్ర [illegible], ప్రాంప్త్రు, బహ్వా, ముద్రాక్షరశాల. [illegible] శాఖ, మైస్వరశాఖ, పశువైద్యము.

(౭) [illegible] బహాదురు, మంత్రి.

[illegible] శాఖ:—భవనములు, ఆపాష్షీ, [illegible], [illegible], [illegible]. జిల్లాలయందలి విద్యుచ్ఛక్తి [illegible].

(౮) సర్ ఫరీదూన్ ముల్కు బహాదురు, కె. [illegible] సి. ఐ. ఇ. యస్. ఐ. మంత్రి ([illegible]).

అందరికి తెలియుటకే ఫర్మాను జరీదాలో ప్రకటించ బడినది.

నిజాం ప్రభువుగారి సంతకము.

సదరు మహాసభ ప్రకటన.

రూపాయిల కొరకు ప్రధాన కోశాగారమునకు వ్రాయునపుడు ఆయా శాఖల ప్రధానోద్యోగుల సంతకములచే పంపబడుచున్నవి. కాని వారు సెలవుపై, ప్రభుత్వ కార్యములపై జిల్లాలకో లేక ఇతర స్థలము లకు వెళ్లియున్న వరుసను, రూపాయిలు తెప్పించు కొనుటకు గాను ఆశాఖయొక్క రెండవ యుద్యోగిని నియమించిరో వారు పోవుటకు పూర్వము కోశాగారము నకు తెలుపవలయును. దీనిచే రూపాయిలు పొందుటలో చిక్కు సంభవించ నేరదు.

ప్రవేశ పరీక్ష

ఉస్మానియా విద్యాలయముయొక్క మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉర్దుభాషకుగాను "తోజక్ ఉర్దు" కసస్ హిందీ బదులు సన్ గతించిన ఫసలి సంవత్సరముకొరకు, ఇంతెఖాబాత్ ఉర్దు (అబుదుల్ హక్ సా॥ బి. ఏ.) నియమింపబడినది. ఈ ఆమర్దాదు నెలనుండి ప్రవేశపరీక్ష ప్రథమతరగతియందు బోధింప బడును.

పురపాలక సంఘ మాస నివేదిక

ఈ ఖుర్దాదు నెల నివేదికవలన నగరమునందును, వెలుపలయును కలసి, ౩౯౭ శిశువులు జనించినట్లును, ౧౨౫ శిశువులు సంవత్సరములోపు వారు మరణించినట్లును తెలియుచున్నది. మొత్తముమరణసంఖ్య ౯౫౮.

న్యాయాధిపతితీర్పు

సుమారు మూడునెలలక్రింద లాయల్ రెజిమెంటుసైనికుడగు జె. డబ్లు, ఈటెన్ అనువాడు మిస్ రాయిన్ డక్వర్తును తుపాకిచే కాల్చియుండెను కదా. ఆ యువతి గాయపడెను కాని మరణించలేదు. ఆ కేసు ఆడిషనలు సెషన్సు జడ్జి సికింద్రాబాదులో విచారణ జరుగుచుండెను. శనివారమునాడు ఏడుసంవత్సరములకఠినశిక్ష ఈటెనకు విధింపబడినది.

లండను కళాశాల శతాబ్దోత్సవము

ఈ యుత్సవమునకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతినిధిగా ఉ. వి. సర్వకళాశాలాధ్యక్షులగు మౌల్వీ అబ్దుల్ రహిమాన్ ఖాన్ సా॥ పోవుచున్నారు.

కళావంతుల సభలు.

దక్కన్ మానవసేవాసమితిపక్షమున కళావంతులసభలు ఈనెల ౨౧,౨౨ తేదులయందు సికింద్రాబాదులోను, ౨౩,౨౪ తేదులయందు హైద్రాబాదులోను, జరుగును. గుంటూరునివాసులును, కళావంతుల విద్యాసంఘాధ్యక్షులును, అగు గుడిసేవసుబ్బయ్యగారును, వర్ధా పురమునివాసులగు భోస్కర్ గ్ని(?) ఈశ్వరుడు గారును, ఉపన్యాసములిచ్చుటకై ఆహ్వానింపబడియున్నారు. సాంఘికులును, హితైషులును, దయచేయ ప్రార్థితులు. జిల్లాలనుండి వచ్చువారికి ప్రత్యేకవసతులు చేయబడును. దారిఖర్చులు [illegible] సంతకము చేసిన వారికి హైదెరాలకు పూర్వము తెలుపవలయును.

టేకిమళ్ల సిరిసింహం

కార్యదర్శి

దక్కన్ మానవసేవాసమితి

సికింద్రాబాదు.

ప్రశ్నలు.

నెల్లూరు (రంగనాయకులపేట) వాస్తవ్యులును న్యాయవాదులునగు మ, రా. వేంకటరంగయ్య బి. ఏ. బి. ఎల్ గారు ఈక్రింది విషయములను తెలిసికొన గోరుచున్నారు

(౧) [illegible] మునిసిపల్ మునికేరుపచ్చుటకు కారణము (౨) ఆ [illegible] దేవతలనుగూర్చి మోకుగంటివిషయము. వీనివివరములను పత్రికాముఖమున తెలుపవలెను ప్రాచీనకవులు ప్రార్థితులు. (జ.క)

ఆదిహిందూ పాఠశాలలనుగూర్చి క్యాప్టన్ హార్వేగారి అభిప్రాయము.

ఆదిహిందూ ధర్మపాఠశాలను సాంఘికసేవా సమితివారితో సంబంధించిన సలవిజాతనును పరిష్కరించుటకై వచ్చినప్పుడు చూచితిని బాలురను చూచినాను. వారుసంతుష్టిగా ఉన్నట్లు గనబడినారు. మంచి ఉదువులనుధరించినారు. [illegible] దరుస్తుగా [illegible] తోనున్నారు. వారుస్క్రమముగా స్కౌటుఉద్యమమునందు చేర్చబడుదురని నమ్ముచున్నాను. వారికి గూడ సంతోషస్థానములు కావున్నట్లు గనబడిరి. మొత్తముమీద పాఠశాల ప్రబలమైన సహాయముచేయుటకు యోగ్యమైనస్థితియందున్నదని తలచుచున్నాను

౧౨ బాలురును ౨౨ బాలికలునున్నారు. ఇన్స్పెక్టరుగారు పాఠశాలను పరీక్షించుచున్నారు. ప్రభుత్వసహాయమునకై పాఠశాలవారు విజ్ఞప్తిపంపుకొనియున్నారు. వారికి సహాయముదొరకునని నమ్ముచున్నాము.

కాలమాన నివేదిక

ఈ వారములో కొన్ని ప్రదేశములలో వర్షాలు తీరికను జరుగుచున్నవి. వర్షపాతము ౪ అంగుళాలనుండి ౧౨ అంగుళాలవరకు అని లెక్కవేయబడినది తెలంగాణములో మేతకరవును, నీటికరవును కొన్ని ప్రదేశము లందున్నవి.

ఖాందేష్, గుల్బర్గా, రాయచూరు, బీదర్, వరంగల్, ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాలయందు పశువుల రోగములున్నవి.

ఈ వారములో క్రిందిధాన్యములు వారిరూపాయికెన్ని అమ్ముచున్నారు.

గోధుమలు	...	...	౪	శేర్లు
పొట్టు బియ్యము	...	...	౪	శేర్లు
జొన్నలు	...	...	౯	శేర్లు

హైద్రాబాదులోని ధరలు.

పొట్టు బియ్యము	...	...	౫	శేర్లు
పచ్చ జొన్నలు	...	...	౯	శేర్లు

సెంధ్వార, వఖ్లీ, హాజీపురనగర్, అసిఫాబాదు, లక్సెట్టిపేట, దామర, హుజూరాబాదు, సుల్తానాబాదులలో జొన్నల ధర ౧౦ శేర్లున్నది. అహమదుపురములో (బీదర్) కల్హారిలో (ఉస్మానాబాదు) జొన్నలు ౧౫ శేర్లు ప్రకారము చాలచౌకగా నమ్ముచున్నారు.

రాయచూరు, నల్లగొండ జిల్లాలలో క్షామనివారణపు పనులలో ౬౫౦౦ మంది కూలీలు పనిచేయుచున్నారు.

తామ్రపాత్రి

మన ప్రాచీన సాంప్రదాయములలో తామ్ర పాత్రోపయోగము విస్తారముగ నుండెడిది. ఉదా హరణమునకు తక్కిన యూరోపియను వ్యవహారములవలెనే నశింప జేసి పరుదేశములగు యుల్లర లోహ పాత్రలను వాడుకొను చున్నారము. తామ్రమునందు బ్రాహ్మణ పాయుకరమగు రోగములను నిర్మూలన మొనర్చు గల యుత్కృష్టశక్తి కలదని మన ప్రాచీనార్యు లనేక గ్రంథములందు జాటియున్నారు. తామ్ర పాత్ర యం దలి జలమును గ్రోలుటచే శరీరమునందలి విషకల్మష ములు నశించుచున్నవి. క్రిములు హరింప బడుచున్నవి. అరుచి నాశనమగుచున్నది. మేహశుష్కపాండు రోగములు, భస్మములై పోవుచున్నవి. గుల్మ రోగ ములు రూపుమాయుచున్నవి. రక్తము పరిశుభ్ర మగుచున్నది. శరీరకాంతి యను మడిం చుచున్నది. ఉత్సాహ వృద్ధికమగుచున్నది. దాహ ఉపశమనమగుచున్నది. ఆంటు జాడ్యములు దూరమై పారిపోవుచున్నవి. దీర్ఘాయువు మనల నాశ్రయించు చున్నది. బాహము తీరిపోవుచున్నది. సమస్త దోషములు శరీరమునుండి తొలగుచున్నవి. చత్వారమునుండి యుండిన దృష్టిమాంద్యము తొలగిపోవుచున్నది. కేశములు చిరకాలము నల్లగా నుండుటకుల వరము ప్రసాదించు చున్నవి. తామ్రలోహము చేయగలిగిన సహాయమితర వస్తువేదియు జేయజాలదని మనము నిర్ధారింప వలసి యున్నది. ప్రకృతిమాత సేవకముగా పూజించుటకై ఆ విషయమునే తామ్రముననుసరించ ప్రూజింపవచ్చును. ఆరోగ్య దాయకమగు వస్తువును మనము చేతులార జారవిడ్చుకొని అధిక ధన వ్యయముతో మిథ్యాపల్లాపుల కింద్లైన స్వల్ప వ్యయముతో గూడిన వస్తువులతో మన మారోగ్య దశయందుండుట సర్వభవము గునా? కామా దులగు షడ్వర్గములు వ్యాధియించి, పాపకర్ములై పరమేశ్వరుని యనుగ్రహమున కెనయు చూడు నర ణ్యములలో జపతపంబులచే గాలమువుచ్చు మునిం ద్రులు సహితము తామ్రభస్మము ఆ కపాల శోధము లతో ప్రపంచమున గల సర్వరోగములను నిర్మూలన మొనర్చుచున్నారు. తామ్ర పాత్రోదకమును స్వీక రించువారికి దేహ మారోగ్యవంతమై మానవులు దీర్ఘా యుష్మంతులగుదురని మన ప్రాచీనులేమి, వైద్య శాస్త్ర విశారదులేమి యుద్ఘోషించు చున్నారు.

ఇప్పటికిని మన పెద్దలనేకులు తామ్రలో హమునే ధరించు చేయుబడిన ఆభరణములు, కమండ లువులు పంచపాత్ర యుద్ధరిణులనే జపతపంబులకు వాడుచు జపావసానమున జపోదకమును, తాము గ్రోలు చుండురు. ... ... నిమ్పుటమును ... ... తామ్రపాత్రలయందు గొప్ప మహత్త్వమును శక్తి యున్నదని రుజువగుచున్నది. ... ... వైద్యశాస్త్రీయ మన ... ... నారము. ఈ లోహమునకు మరియొక అత్యద్భుత శక్తిగలదు. తామ్రములో జలోపయోగముచేత సమస్త దుష్ట పిశాచములు పలుదెసలకు పారిపోగలవని భూత వైద్యులు మనకెన్నో రహస్యములవలన నిశదమగుచున్నది. భారత మహిళాలలామలు సకల వ్రతములయందును తామ్రకలశముల నుపయోగించుట మన మెఱుగుదుము. దాన ధర్మములందు రాగి నాణెమును చేర్చుట మన మెఱుగుదుము. మన భారతాంగనలు చాలమంది కొటుకకోలను తామ్రభరిణెల నుపయోగించుట మన మెఱుగుదుము.

కావున దాహశాంతిని గలిగించినట్టిదై, సుఖజీవ నకారియై, సకలదృష్టగ్రహనిర్మూలనాశక్తి స్వరూ పిణియై, దీర్ఘాయువు సంపాదనకు కల్పవృక్ష మంటిదియై, సకలరోగ సంహారకాస్త్రమై, ఇహపర సౌఖ్యదాయకమై, ఆరోగ్య ప్రదాయినియై, ప్రాచీ నార్యులచే ననేక విధముల పొగడ్త గన్నదియై దన రారు తామ్రలోహ మహిమను మఱచుచు మన గృహం బులందు మూలమూలల వికల జేపువున్న తామ్రపా త్రలను బయటకు దీసి వాటినుపయోగము లోనికి దెచ్చి ఆరోగ్యమునభివృద్ధి జేసికొనుచు దీర్ఘాయుష్మంతులై యుండుడు వర్ధిల్లెదరు గాక. (ఆరోగ్యప్రకాశిని)

జాతక ఫలములు.

1926 సం॥ ౧౦ తూర్పు గోదావరి జిల్లా లెజిస్లేటివు కౌన్సిలు ఎలక్షను కొక పూర్వము అభ్యర్థుల జయమును చెప్పిన జ్యోతిష్కులం ప్రతీశ. కాంగ్రెసు పత్రిక యిటుల వ్రాయుచున్నది. తూర్పు గోదావరి జిల్లాలో లెజిస్లేటివు కౌన్సిలు ఎలక్షనులో మీరు జ్యోతిష్యము చెప్పిన ప్రకారము కాంగ్రెసు అభ్యర్థులు సంపూర్ణ విజయము గాంచిరి. మీరు చెప్పిన జ్యోతిష్యము సరిగా రుజువిచ్చినందులకు మిమ్ములను అభినందించు చున్నాము.

తా మిదివరలో అనేక మంది జ్యోతిష్కులచే తమ జాతకములను వ్రాయించి యుందురు. ఒక సారి మా చేత వ్రాయించి పరీక్షింపుడు. తమ జాతకము గాని, సరియగు జననకాల ఘడియలు గంటలుగాని ఇవి లేనివారు ఈ క్రింద వ్రాయు కాలము, వయస్సు, మాకు పంపిన. జాతకునియొక్క శరీరవర్ణ ఆకృతిలక్ష ణములు, ధనము, సోదర సోదరీలు, మాతృ, పితృ, భూమి, వాహనము, సంతానము, శత్రురోగ ఋణము లు, కళత్రము ఆయుర్దాయము, పితృ భాగ్య విషయము లు, ఉద్యోగము, లాభము, వ్యయము, మొదలగునవి యును, విశేషాంశములు వ్రాసి పోస్టు ఖర్చులు సహా రు 2 లకు వి. పి. గా పంపెదము. ఇవి నచ్చినచో సంపూర్ణ జాతకము గ్రహస్ఫుటము, అష్టవర్గు, షడ్వర్గ కట్టి మహాదశాంతర్దశలతో, ఆయుర్దాయము అఖరి వరకు వ్రాసి రు 10 లకు పంపెదము. ఇందుకు రు ౧ లు ముందుగా అడ్వాన్సు చేయవలెను. జన్మనక్షత్రము గాని, నామముగాని పంపిన ప్రశ్నకు కేవలము సహా సం॥ రు. ఫలము రు 1—4—0 లకు వి. పి. గా పంపె దము. వలయువారు— 1419—80 రి.

గురుజ్యోతిషాలయము గోపాలపురం,
కొత్తపేట పోస్టు, తూర్పు గోదావరి జిల్లా.

విశేషములు.

హిందూస్థానములో స్త్రీల వివాహకాలము సాటువై ౧౨ సంవత్సరములని లెక్కింపబడినది.

దూరప్రయాణములు చేయు పక్షులు ౩౫౦ అడుగుల యెత్తున పోవుచుండును.

ప్రతి సంవత్సరము అమెరికా నుండి ౩౬ కోట్ల కోడి గ్రుడ్లను ఎగుమతి చేయుచున్నారు.

కఱ్ఱనుండి పట్టుతీయుట.

ఇక ముందు పట్టు పురుగులను స్త్రీ పురుష వేషముల కొఱకు చంపనక్కరలేదు. ఒక ఇంగ్లీషు శాస్త్రజ్ఞుడు కఱ్ఱనుండి పట్టును తీయు పద్ధతిని కని పెట్టినాడు. కొన్ని ద్రావకములతో కఱ్ఱను నాననిచ్చి దానినుండి కొన్ని ప్రత్యేకముగా కనిపెట్టబడిన యంత్ర ములలో వేసి పట్టునంటి మెత్తని దారమును తయారు చేయును.

నిద్రాకాలము.

మనుష్యుడు తన యొక్క పుట్టుక నుండి వేరు వేరు కాలములందు ఈ ప్రకారము నిద్రపోవునని సిద్ధాంతీకరించి యున్నారు.

పుట్టినపుడు	...౨౪ గంటలు
౧ నెలకు	...౨౨ ,,
౨ నెలలకు	...౨౦ ,,
౬ నెలలకు	...౧౮ ,,
౧ సంవత్సరము నుండి ౫ సం॥ వరకు ...	...౧౪ ,,
౫ సం॥ నుండి ౭ సం॥ వరకు	...౧౨ ,,
౭ సం॥ నుండి ౧౦ సం॥ వరకు	...౧౧ ,,
౧౦ నుండి ౧౫ వరకు	...౧౦ ,,
౧౫ నుండి ౨౦ వరకు	...౯ ,,
తక్కిన కాలమంతయు	...౭ ,,

హైందవుల ప్రాణము ఖరీదు!

కొంత కాలముక్రిందట జరిగిన హిందూ మహమ్మదీయ కలహములందొక తెహాలా సౌకరీ వద్ద యొక చౌక్ గా వాని కుటుంబమునకు మహమ్మదీయ గల బ్రిటిషు ప్రభుత్వము ౪౦ రూపాయలు నష్టపరిహా రముగా నిప్పించెను. కొంత కాలముక్రిందట నొక దొరగారి కుక్క చంపబడగా యజమానిగారికి దాని నష్టమునకై ౧౫౦ రూపాయిలు కోర్టువారిప్పించిరి. కుక్కలకన్న మన జనుల ప్రాణములింత చుల్కన సర కటయ్యెనుగదా!

బైజునాథ్ అండు కంపెనీ.

రెసిడెన్సి రోడు, హైద్రాబాదు (దక్కన్).

మా వద్ద అన్ని విధముల విద్యుచ్ఛక్తి పంఖా లు, మోటరులు, బాగు చేయబడును మోటారు బ్యా ట్రీలు కూడ స్టాకులో గలవు. ప్రాతవి కూడ బాగు చేయబడును. బ్యాట్రీ చార్జింగునకు ప్రత్యేక పరికర ములు, యంత్రము నిమిత్తమై ౨౪ గంటలలో చార్జి చేసి యిచ్చెదము. విద్యుచ్ఛక్తి పనులు నిపుణులగు మిస్త్రీ ప్రేమను చక్కగ చేసి యిచ్చును. మిస్త్రీ మోటారింగ్ పెయింటింగ్ పని బాగుగ చేయును. ఇతర మిషీనులు కూడ మరమ్మతు చేయగలము.

ప్రజాభిప్రాయము.

గోలకొండ పత్రికా సంపాదకులకు విజ్ఞప్తి.

మహాశయా! తాము నిష్పక్ష పాతబుద్ధితో మా గ్రంథములపయి వ్రాయు విమర్శనకు అనేక కృతజ్ఞతా ధన్యవాదములు. ఆంధ్ర మంత్రులను పాత్రముపై తామొసంగిన యభిప్రాయ మమూల్యమైనది. తాము విమర్శనమునందు ఒక్కసంగతి మాత్రము వాదించుచున్నది "ఇది కేవలము చరిత్రము గాదు కేవల కల్పితము గాక" అదర్శప్రాయమై యుండుటకు వ్రాసితినని కవులు వ్రాసియున్నారు. చరిత్రమున కిట్టి పద్ధతి యనవసరము, నిష్పక్షపాత చరిత్ర విధి చారిత్ర దృష్టితో వ్రాసిన బాగుండెడిది అని వ్రాయించితిరి. విమర్శకులకు తమకు భిన్నాభిప్రాయము కలిగించిన పై మంత్రుల భావము చెప్ప దెప్పుచున్నారము. ఆంధ్ర మంత్రులు సరియగు చరిత్ర గ్రంథము. చారిత్రక దృష్టితోనే గ్రంథమంతయు విశేష పరిశ్రమ ఎహా గ్రంథ సహాయమున వ్రాయబడినది గాని చరిత్ర గ్రంథములందు వలె ఖండన మండనములు విభిన్నాభిప్రాయములు చర్చింప బడలేదు. కథాంశముపట్ల నభిరుచి వృద్ధియగుటకై చరిత్రము నతిక్రమింపక కథావస్తువును సముచితముగ పెంచిన తావుల గలవు గాని కేవల (ఖండన మండనములు) చరిత్రము గాదని కేవల (నవలవలె కల్పనగల) గ్రంథము గాదని మాయభిప్రాయము. గ్రంథము యొక్క చారిత్రక విషయమున యేమేమి నాటికేని యుక్త గవాలు లవు. చరిత్ర గ్రంథ సారముగనె ఆంధ్ర మంత్రులను వ్రాసితిమి. ఈ యంశము మీ పత్రికలో ప్రచురింప నా యుత్తర భావమును ప్రకాశింపెదము.

విధేయులు

శేషాద్రి రమణకవులు.

కళాభివర్ధనీ పరిషన్నాటక ప్రయోగము.

గోలకొండ రోడ్ ౧౯-౪-౨౭ బుధవారము సంచికలోని యొక విశేఖర నేను రచించిన 'విషాద విజయనగరము' అను కరుణా నాటకము యొక్క ౨౭వ ఏప్రిలు ౨౭ నాటిరాత్రి ప్రదర్శనమును గూర్చి తెలపోసి వెల్లడిచేసిన యంశముల జరిగినందులకు సంతసిల్లితిని. విశేఖరు డెన్నిటియందో పొరపడియుండుటు చెప్పవిధిచేనిది తెలుపుచున్నాడ. సభాధ్యక్షుడు సంస్కృత కళాభివర్ధనీ పరిషత్తు కాదనియు, కళాభివర్ధనీ పరిషత్తు మాత్రమనియు నెయ్యది సంస్కృత కళాసంవర్ధనియనఁబడు వాయుముయొక్క అభిన కళాశాఖయని యనుచను తెలియగునుగాక. అభిన కళాసారము నాటకమగుట నభిరుచినందు బర్రిశమించు దళాధ్యక్షుల యుత్తము కార్యములకు వినియోగింపు విద్యార్థులు సమాజము. నాటకమునేమను జైనిచెప్పబడి యున్న ఒకొక 'విషాద విజయనగరము' అని పత్రికలనుండి తెలిసికొనుచు ఆంగ్లమునందలి వర్ణనము Fall of Vizaynagar, అనియుండిన దాని యాంధ్రీకరణమని చెప్పుట కన్న వేరు పోల్చుట యిష్టించి వ్రాయుట సాహసము. విశేఖర పడిన యభిప్రాయములకు పార్థము చెందెదిని

రామరాజ పాత్రము కిరీటఖడ్గాయుధధారియై యుండవసరము కానప్పుడుండదని కిరీ పర్యాలోచితమగు కళాప్రదర్శనము. యక్షగానములందలి యభిష్టము నెంతేయును. అంజనేయుల వేషమిరీతిట్లు వ్యర్థముగా రాగలను? తనయు పొందుముసు శేషణము తెరకొంచి కనిన ఖడ్గములును దనుకునుగ్రహించుమనట్లు సింహాసన సన్నిధిని గాక యంత్యపురమునను కిరీటదండములు ధరించునట్టి యుద్ధరుడు తొంబదియేండ్ల వారకమున నేవురు యవన రాజుల భస్మీకరించియాసమున జన్మించిన రాటచక్రవర్తి రామరాజేంద్రుడగునా? ఒకఖడ్గ కిరీటమాత్రలాంఛన గణకములతో నున్నక దీఱునా! ఎంతవస్త్రముగానుండుము సామ్రాజ్యతంత్రము! ఇది గ్రహింపవలయు. రామవర బాహుడు బందరువాస్తవ్య నటుండేనా? ఇదియువిద మని నిరూపించెదను. కాపత్రములు ఈ త్రియు తెల్లరు సంగరరాజులు లక్షణముగా ధరించుటనిత్యము దృష్టాంతము. ముసుకరయు వైదికచక్రవర్తిగకుటచే పలితకేశము కేశములకు రంగుపూయక వుంచుట మిక్కలి సమంజసము. అప్పత్తకేసరి సటాపటలము సుచిరీబంధరు జాల్లు జాల్పములచుట వంచనవాదనమని యెల్లరకి దెలియవచ్చును. మానవమాత్రుడును సెట్టిపిశాచమునుగావట్టి రాజా పట్టాంబరములు ధరింపక యూహోపమస్తము నఖోస్వపరభాగ ప్రసాధనములు గలిగి యుండునా? చలువలును శ్వేతవస్త్రములును గాక హేమాంబరములతో ముకుటికోదులతో సభానంతరము రాజుండునా? స్త్రీలు గాదుపుకొన వ్యాపించిన భాగవతము బొమ్మలా? (వైదిక చక్రవర్తి చేసిన మహాబూబీ యొక్కయు యూసాఫీయొక్కయు మానభంగయత్నము మహాపురుషుని చారిత్రమునందలి కళాచిత్యపరీత్యము. మానవునొక్కను డోసరించి యుద్ధమాత్మ్యడవంబడనే? తదనురూపఫలము గావముగలిగించుగాక తప్పరితలయ్యున్నతి నాయకయుండును). ప్రదర్శనము ప్రజాభిరుచి యాలోచమువంచుకొని నాటకము జూచినట్లేయున్నది. శృంగారములో పటానిత్రీ భావలము పూరా పరాధము నెసిన యూర్య రాజాదుల్లప్పుడు బెంతింపుము స్మరణముకగ్లిన మానోద్రేకమున నసుటవెజమునకు బోలిన యభినయ శాస్త్రరహస్యమని తెవసిన సందియమువాయును. కాపున శృంగారము మాప్రమంతేళం కనపాయితేక్షణములు భ్రూకుటీదు యమునండిన చందము తెలియవచ్చెను. మీసలజిగురు బిగిసిన గనుబొమ్మముడివడుట విశేఖరవిచిత్రస్థానము, విశేషమండవన్నట్లు సంభవించినా! కళ్ళ్యాణుల జిగురు బిగిసినట్లుండు గాక తాంబూలము వైచిన గన్నులెఱ్ఱబడునా! తెలియనది. ఏరంగ మెట్టిది గ్రథంముజదువనమ కూర్చుకొనివ్యాఖ్యాన మెనర్చుకొనునది. ఆపాదియింటి నుండి వచ్చినప్పటి యుడుపునకు దీసిపోవని వాటినే చక్రవర్తి నియిచ్చి రక్షించినట్లు చూచినవారికి తెల్లము. ఇది నాటకమగుటచే రత్నాభరణముల చలముగ లిగింపునవి మాత్ర ముపయోగింప బడునని కళారహస్యము. తక్కిన పంచమపుటాచారముతో మాకి ప్రుడివసరము కాదు

కొత్త—కంబూలియ్యాతు.

౯

మావద్ద నూతన పద్ధతుగ నెలకుగల రూబాయీ, కే. పెద్ద కాగితములపై ముద్రించిన కొత్త కంబూలియ్యాతు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. నూరు ప్రతులకు రు. ౯. మారిరిప్రతులకు కోరువారలకు తాపాలచీటి పంపవలయును.

గోలకొండ ప్రెస్ కార్యాలయము.

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులును శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరుగారు బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణ కవి, మరికొందరి విద్వద్గ్రంథముల విధాధారములతో రెడ్డివారలు క్షత్రియవంశ సజాతులని నిర్ణయించి వ్రాయించిన గ్రంథము ముద్రితమై యున్నది. వలయువారలీక్రింది అడ్రెసుకు వ్రాసిన సరసమైన వెలకు వి. పి. ద్వార పంపబడును.

గోలకొండ ప్రెస్

త్రూపు బజారు,

హైదరాబాదు దక్కన్.

విందులు

తరగతి తెనుగు సనాతన ధర్మము. నిజాము రాష్ట్రమండలి అన్ని పాఠశాలలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంథము. వెల. 1-0-0

హారలీలు (చిత్రకథలు) „ 1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం.)

ఉత్తమ గ్రంథములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకుచుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టమెట్ట సోమనాథకవి వెల ౨-౦-౦
(౫౦౦ పుటల పెద్ద గ్రంథము)
బ్రహ్మోత్తర ఖండము „ ౧-౮-౦
షట్చక్రవర్తి చరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి కవి వెల ౧-౦-౦
పద్మ పురాణము „ „ ౧-౦-౦

వెలలన్నియు కల్లాసులే.

వలయువారీ క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు హైదరాబాదు దక్కన్

నాలుగు జీవితావసరములు

బ్యూటీపౌడరు

ఇది మూలికలచే సిద్ధము చేయబడినది. దీనినుపయోగించిన ముఖముకాంతిగానుండును. మచ్చలు మొదలగునవి పోగొట్టును. వెంటనే వాడినచో స్ఫోటకము మచ్చలు కూడ పోవును. ఉపయోగించు విధము ప్రతి డబ్బాపై నుండును. వెల ఒక పౌను రు ౧—౮—౦. అర్ధ పౌను ౦—౧౨—౦.

మెడికేటెడ్ హేరాయిల్

ఈ తైలము మూలికలచే వైద్య శాస్త్ర విధముగ తయారు చేయబడినది. ఇందు పరిమళ వస్తువులు మిశ్రమము చేయబడినవి. శిరోబాధతగ్గును. మెదడునకు బలము కలుగజేయును. వెంట్రుకలు పోయిన స్త్రీలుపయోగించినవారి వెంట్రుకలు నిలుచును. ఎల్లప్పుడు వాడినచో తెల్ల వెంట్రుకలు రాకుండ జేయును. మనోపరిశ్రమ చేయువారికి మిక్కిలి యుపయోగకారి. వెల బుడ్డి ౧కి ఒక రూపాయి.

సుర్మె నూర్ బసర్

అన్ని విధముల నేత్రవ్యాధులకు సాటిలేని ఔషధము. దీనిని మెడతెగక యుపయోగించిన సులోచనముల నవసరముకలుగదు. వెల పెద్ద బుడ్డికి రు ౧: చిన్న బుడ్డికి ౦—౮—౦ లు.

బర్క్ మంజన్

ఈ దంతధావన చూర్ణము పెక్కు మూలికలు చేర్చి తయారు చేయబడినది. కొలది దినములు మాత్రమే యుపయోగించిన సర్వ వ్యాధులు పోవును. దవడ నొప్పులకు శ్రేష్ఠమయినది. దంతములు శుభ్రపడి ముత్యములవలె తెల్లగానుండును. ఎల్లప్పుడుపయోగించిన దంతములు గట్టిపడి వెంటనే పడిపోకుండా నుండును. ఒక సంవత్సరమునకు సరిపోవు చూర్ణము బుడ్డి వెల రు ౧ చిన్నది ౦—౮—౦.

వలయువారు దిగువ విలాసమునకు వ్రాయవలయును.

డాక్టరు హెచ్. జె. యస్. ప్రసాద్,

కాలీగూడ హైదరాబాదు దక్కన్.

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్నిరకాల కాయల పుష్పవిత్తనము లమ్మబడును. మొలకలగూర్చి అర్జులను దీసుకొందుము. తోటలు వేయువిధములు తెలిపెదము. అన్ని విధముల సస్యముల గూర్చి సలహానిత్తుము. వెలలు గల పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్ (లండన్)

తోటవ్యవసాయ నిపుణుడు.

సాయిబాబా హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

మాళెటికాన్ ఆఫీసు సమీపము,

గతేం, కేముస్త్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"


యొక్క

హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోల్కొండ సాహ్నీ

౧౫౧ రామకృష్ణాస్ట్రీటు

సికింద్రాబాదు (దక్కన్.)



రబ్బరు స్టాంపులు

మాయొద్ద అన్ని విధముల రబ్బరు స్టాంపులు మేలైనవి చాల చౌక ధరలకు తయారు చేయబడును. నమూనాల పట్టిక ఉచితము.

ముజహర్ కంపెని, రబ్బరుస్టాంపు మేకర్సు,

పోస్టాఫీసుకు సమీపము, మార్కెటు రోడు,

హైదరాబాదు.

REG. No. N. 45. REG. No. M. 2195

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.

Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.